విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, ఏప్రిల్ 2023

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై ఉమ్మడి పోరాటం

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : 32మంది పోరాట యోధుల రక్తతర్పణంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తోందని ఈ ప్రక్రియను అడ్డుకోవాల్సిన సీఎం జగన్ తనపై ఉన్న కేసుల భయంతో ప్రధాని మోదీకి దాసోహమయ్యాడని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఘాటుగా విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నిర్వహించారు. కార్యవర్గ సభ్యుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా దార్శనికుడు జ్యోతీబా పులే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాఫర్ మాట్లాడుతూ 25 మంది ఎంపిలు తనకున్నట్లైతే కేంద్రం మెడలు వంచి రాష్ట్ర ప్రయోజనాలకు ఊతమందిస్తానని నమ్మబలికి ఓట్లు దండుకున్న వైసిపి అధినేత వైఎస్ జగన్ 31 మంది ఎంపిలు, 151మంది ఎమ్మెల్యేలు ఉన్నా నరేంద్ర మోదీకి సాగిలపడటం తప్ప ఏమీ చేయలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. ఏపిలోని విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వెల్లడించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. మూడు లక్షల కోట్ల అస్తులున్న విశాఖ ఉక్కు ను ముప్పై వేల కోట్లకు విక్రయించే కుట్ర చేస్తుంటే సీఎం జగన్ ఏమి చేస్తున్నాడని అసహనం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు కోసం సంవత్సర కాలంగా ఉద్యమం జరుగుతూనే ఉందని వైసిపి పతనానికి ఇదే ఆరంభమని హెచ్చరించారు. 11అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తూ ఈనెల 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజునుండి గ్రామగ్రామానికి వెళ్ళి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని స్పష్టం చేశారు. మే డే దినోత్సవాన్ని ఉత్సవంలా జరుపుకునేందుకు కార్యాచరణ రూపొందించుకున్నామన్నారు.

అనేక అంశా లపై కమ్యునిస్టు పార్టీ రాజీలేని పోరాటం చేస్తోంద న్నారు. రాష్ట్రంలో దళితులు, మైనారిటీల పై దౌర్జన్యా లు అరాచకాలు అధికమయ్యాయని వీటిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ అనేక కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. కాకినాడలో ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన డ్రైవర్ ను హత్య చేసి శవాన్ని డోర్ డెలివరీ చేస్తుంటే సీఎం జగన్ ఏమి చేస్తున్నాడని సూటిగా ప్రశ్నించారు. డాక్టర్ అచ్చన్నను అతిదారుణంగా హత్య చేస్తే రీ పోస్టు మార్టం కు సీపీఐ రామక్రిష్ణ డిమాండ్ చేస్తూ ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తే ఎక్కడికక్కడ పోలీసులు నాయకులను గృహ నిర్బంధాలు,అరెస్టులు చేస్తున్నారని దీన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దళితులు మైనారిటీల న్యాయమైన డిమాండ్ల కోసం సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. సల్లల్లాహు అలైహి వసల్లం హజరత్ మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజా సింగ్, నుపూర్ శర్మలపై నేటి వరకు ఎపిలో ఒక్క కేసు కూడా నమోదు చేయక పోవడం. సిగ్గుచేటన్నారు. భారత దేశ వ్యాప్తంగా వారిపై కేసులు కట్టారని గుర్తు చేశారు. ఏపికి తాను సీఎం అయితే దళితులు మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని చెప్పిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం వచ్చిన వెంటనే వారిని మరచి పోయాడని తూర్పారబట్టారు. సీఎం జగన్ అన్నివర్గాల ప్రజలను అతిదారుణంగా మోసం చేస్తున్నాడని వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో వీరోచిత కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, రాజారెడ్డి, గోవిందుపద్మావతి, కేశవరెడ్డి, రామకృష్ణ,గోపాల్, రమణ, రాజేష్ గౌడ్, వీరభద్రస్వామి, మల్లికార్జున, సంతోష్ కుమార్, రంగయ్య, పెదయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కేజీబీవీ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని దోనముక్కల రోడ్‌లో ఉన్నటువంటి కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ హాస్టల్ ముందు సుమారు గంటసేపు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ... జిల్లాలో అనేకసార్లు ఫుడ్ పాయిజన్ జరిగిన కదలని అధికార యంత్రాంగంఅని,ప్రభుత్వం నుండి వచ్చే మెనూ కాకుండా సొంతమే నువ్వుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ఓలు. విద్యార్థులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మధ్యాహ్న భోజనం రాత్రికి రాత్రి భోజనం ఉదయంకు విద్యార్థులకు పెడుతున్నాం"న్నారు. స్థానికంగా ఉండకుండా ఈ కేజీబీవీలో ఎవరికి తోచినట్లు వారు ప్రవర్తిస్తున్నారన్నారు. కొన్ని స్థానిక సమస్యలు ఉంటే, మరికొన్ని ప్రభుత్వం నుండి చేయాల్సిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం నుండి ఏఐఎస్ఎఫ్గా అందరం చేస్తే గత కొన్ని రోజుల క్రితం కాంపౌండ్ వాల్ కు నిధులు విడుదల చేశారని తెలిపారు. ఆ విధంగా ప్రభుత్వం కేజీబీవీ హాస్టల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్య మైన మెనూ ప్రకారం భోజనం అందజేయాలని లేని పక్షంలో అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్గా అధికారులను కోరారు. విద్యార్థులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రాము, షేక్షావలి పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో అనంతపురం ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి కృషి ఫలితంగా నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు, గడేకల్ గ్రామంలోనూ, చుట్టుపక్కల ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం సమస్య లేకుండా ఉండడానికి నూతన సబ్ స్టేషన్ మంజూరు చేపించినందుకు గడేకల్ గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ పంపాపతి, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు ధన్యవాదాలు తెలుపుతూ,ప్రజల కోసం కష్టపడుతూ,నిరంతరం పోరాడుతున్న అనంతపురం ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ,మరిన్ని రాజకీయ ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

పేద మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని ఏటిగడ్డ పాలెంలో మంగళ వారం ఆల్లా రఖా వెల్ఫేర్ కమిటీ వ్యవ స్థాపకుడు కలైగర్ మహమ్మద్ అయూబ్ భాష దాదాపు 250 మంది పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ప్రతి పేద ముస్లిం కుటుంబ సభ్యులు ఆనందంతో రంజాన్ పండుగ నిర్వహించుకోవాలని ఉద్దేశంతో తనకు ఉన్నదానిలో తోటి పేద ముస్లిం మహిళలకు దాదాపు 1000 రూపాయలు విలువచేసే రంజాన్ కిట్టు చీర, 5 కేజీల బియ్యం, వంటనూనె 1కేజీ, సేమియా 1కేజీ, 1/2కేజీ చక్కెర పంపిణీ చేశామన్నారు. అలాగే తాడిపత్రి ముర్షద్‌లకు 8వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జుమ్మా, రోజా మసీదుల హఫిసాబ్ లు సుల్తాన్ మొహిద్దిన్, ఆరీఫ్ సాహెబ్, చాంద్ బాషా సాహెబ్, కమిటీ సభ్యులు అయూబ్ బాషా, నజీర్ బాషా, ఎమ్ ఎస్ బాషా, ఖాజా, షాకిర్ లు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన 10 గడ్డివాములు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపు పది లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. వివరాల్లోకి వెళ్తే పాల్తూరు లో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయం తర్వాత హవలిగి రస్తా వైపు ఉన్న గడ్డివాములు ఒక్కసారిగా అగ్ని ప్రమాదం జరగడంతో గ్రామస్తులు రైతులు మంటలు అదుపు చేసే ప్రయత్నం చేయగా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక వాహనాలతో పాటు ఉరవకొండ రూరల్ బి.శేఖర్, పాల్తూరు ఎస్సై రామచంద్రయ్య అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో జరిగింది రైతు తెలిపారు. ఘటన స్థలానికి పలువురు వైఎస్సార్సీపీ సిపి నాయకులు మాలింగ, ఉప సర్పంచ్ సుంకన్న, రామకృష్ణ, ఓబులేసు, షబ్బీర్, తెలుగు దేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గిద్ది మారయ్య, నాయకులు, అధికారులు వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం వెంటనే పశుగ్రాసం పంపిణీ చేయాలని పలువురు పార్టీ నాయకులు అధికారులను కోరారు. బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, వీఆర్వో పకీరప్ప తెలిపారు. బాధితులు రాముడు, బొమ్మయ్య గారి ఉమాపతి, జంగిలి రాము, రమేష్, వెంకటేష్, సుంకన్న, బొమ్మన్న ఉన్నారు.

వరాల జల్లు కురిపించిన నారా లోకేష్

విశాలాంధ్ర - తాడిపత్రి : పెద్దపప్పూరు మండలంలోని సింగనగుట్టపల్లి నుండి మంగళవారం తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. పెద్ద పప్పూరు సమీపంలో నూర్ భాషా దూదేకుల సేవా సంఘం నారా లోకేష్‌తో ముఖా ముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దూదేకుల సేవా సంఘం నాయకులు, కులస్తులు దూదేకుల కులానికి రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంస్థ ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. దూదేకుల కులాన్ని గుర్తించి రాజకీయంగా ఎదగడానికి చట్టసభలలో తమకు స్థానం కల్పించాల న్నారు. విదేశాల్లో తమ పిల్లలు చదువు కోవడానికి ఆర్థికంగా ఆదుకోవాలని తదితర సమస్యలపై ఆయనకు విన్నవించు కున్నారు. నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా గుర్తించని విధంగా ముస్లింలను గుర్తించిన ఘనత ఒక నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఏదేమైనప్పటికీ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దామాసి ప్రకారం అన్ని కులాలతోపాటు దూదేకులను కూడా గుర్తించి తమ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డి దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులకు పాల్పడడం దౌర్భాగ్యం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోజురోజుకి మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని వారికి రక్షణ కరువైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లపు సోమశేఖర్ వైకాపా సర్కారుపై ధ్వజమెత్తారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లా డుతూ అర్ధరాత్రి సమయంలో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణి ఇంటి పై దాడి చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమో తెలపాలని డిమాండ్ చేశారు.విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమా లకు పాల్పడుతున్న వారిని వదిలేసి మహిళలపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు. సొంత బాబాయిని హత్య చేసి సంవత్సరాలు గడుస్తున్న నిందితులను కఠినంగా శిక్షించాల్సింది పోయి తప్పించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. నిందితులను వదిలేసి ప్రజా సమస్యల గురించి ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం సమంజసం కాదని ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దమ్ము ధైర్యం ఉంటే వివేక హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దశ లేని దిశా చట్టాన్ని తీసుకువచ్చారని, వైకాపా ప్రచారానికి మాత్రమే ఉపయోగపడుతుందని మహిళలకు ఏ రకంగా ఉపయోగపడలేదని తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చీటర్ అని ఆయన ను విమర్శిస్తే మహిళను చూడకుండా అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం సబాబు కాదన్నారు. కొందరు పోలీసులు వైకాపా పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. రక్షణగా ఉండాల్సిన పోలీసులే అధికార పార్టీకి వారు చెప్పినట్లు వినడం మంచి పద్ధతి కాదన్నారు. వ్యవస్థకే మచ్చని తెలిపారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అన్నిటిని గమనిస్తున్నారని వచ్చే రోజుల్లో వైకాపా పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : వందేళ్ల కిందటే బడుగుల హక్కులతో పాటూ స్త్రీ సమానత్వానికి బాటలు వేసిన దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి వ్యాఖ్యానించారు. స్థానిక జెడ్పీ కార్యాలయంలో మంగళవారం ఉదయం వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి పాల్గొన్నారు. జెడ్పీ ఆవరణంలో ఉన్న భారీ పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం జెడ్పీ సమావేశ మందిరంలో మహాత్మా పూలే జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే మానవాలి ప్రగతి సాధ్యమని నమ్మిన వ్యక్తి పూలే అన్నారు. మహిళలను అబలలుగా చూసే రోజుల్లో తన భార్య సావిత్రి బాయికి సొంతంగా చదువు చెప్పారన్నారు. ఆయన జీవితం ఆ తర్వాతి తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్న దాదాపు 8 లక్షల మంది బీసీల అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వెనకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువుకునేందుకు, ఆర్థిక అభివృద్ధి చెందేందుకు అమలు చేస్తున్న ప్రభుత్వ వసతి దీవెన, విద్యా దీవెన, చేయూత, జగనన్న తోడు వంటి పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహితి, కోగటం విజయ భాస్కర్ రెడ్డి, ఆహుడా చైర్ పర్సన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, ఆర్టీసీ రీజనల్ చైర్ పర్సన్ మంజుల, నాటక అకాడెమీ చైర్ పర్సన్ హరిత, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా బీసీ సాధికార మరియు సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగముని, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఆర్డీవో మధుసూదన్ మరియు బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : పట్టణంలోని నందలపాడు, అంజనేయ మాన్యం కాలనీలో మంగళవారం పట్టణ ఓబీసీ మోర్చా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం రెడ్డి అంకాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సాధికారిక కై జీవితాంతం కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అన్నారు. జనోద్ధారకుడు సత్యశోధన సమాజమును స్థాపించారు.దీనబంధు పత్రిక ద్వారా బీదల కార్మికుల సమస్యలను సమాజానికి తెలియజేసిన సంఘసంస్కర్త అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలియ జేశారు. అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గ్రంథాలయ జిల్లా కన్వీనర్ గంగాధర్ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి మధు రూరల్ కార్యదర్శి సంజీవ బిజెపి ఉపాధ్యక్షులు నాగరాజు కాలనీ వాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాల పరిపాలన భవనంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి ఉపకులపతి, రెక్టర్ ఆచార్య విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ.. విద్య చీకటిని రూపుమాపే అక్షర వెలుగును నింపుతుందన్నారు. డైరెక్టర్లు ఆచార్య భానుమూర్తి, ఆచార్య శోభ బిందు, ఫిజికల్ డైరెక్టర్ జోజి రెడ్డి రెడ్డి, ఆచార్య చంద్రమోహన్ రెడ్డి, పిఆర్ఓ రామ శేఖర్ రెడ్డి, బోధన, బోధనతర సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టూరు : సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమానత్వాన్ని కాంక్షించి సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని దళిత యువ నాయకుడు ఎమ్మెస్ హనుమంతరాయుడు అన్నారు. నేడు మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆర్డిటి పాఠశాల వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికిపూలమాల వేసి నివాళి అర్పించారు. మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని కొనియాడారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా పూలే కార్యాచరణ మహోన్నతమైనదని, కుల,లింగ వివక్షకు తావు లేకుండా అందరికీ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే విశ్వాసాన్ని నమ్మిన గొప్ప మేధావి అని ఆయన అన్నారు. దళిత నాయకులు టైలర్ వన్నూరు స్వామి, ఆదిశేషు తిప్పేస్వామి, బహుజన పార్టీ నాయకురాలు నాగమ్మ,, దుర్గేష్, రమేష్, నరసింహులు,బాబు,అంజి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

15న ఏపీఈఏపి సెట్ పరీక్షకు చివరి గడువు

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : ఏపీ ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023 ప్రవేశ పరీక్షను జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సెట్ చైర్మన్, ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థులకు ఈనెల 15 వరకు చివరి తేదీ అన్నారు. ఈనెల 30వరకు అపరాధ రుసుము 500, మే 5 వరకు 1000, మే 15 వరకు 5000, చివరి అవకాశంగా మే 14 వరకు 10000 అపరాధ రుసుం చెల్లించి ఆన్లైన్ దరఖాస్తు వెసులుబాటును కల్పించామన్నారు. దరఖాస్తులలో తప్పిదాలను మే 4నుండి 6 వరకు ఆన్లైన్లో సవరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. మే 15నుండి 18వరకు ఇంజనీరింగ్, 22నుండి 23వరకు అగ్రికల్చరల్, ఫార్మసీ విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా పరీక్ష జరుగుతున్నారు. చెట్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. మొత్తం 127 కేంద్రాలలో పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీలో 125,తెలంగాణలో రెండు కేంద్రాలను కేటాయించామన్నారు. కరోనా నియంత్రణ నిబంధనలను అనుసరిస్తూ పరీక్ష నిర్వహణ చేపడుతున్నామన్నారు. ఆన్లైన్ పరీక్ష పై విద్యార్థులకు అవగాహనకు వెబ్సైట్లో అందుబాటులో ఉందన్నారు. ఇప్పటివరకు సెట్ పరీక్షకు మొత్తం 280779 దరఖాస్తులు వచ్చే అన్నారు. కన్వీనర్ ఆచార్య శోభ బిందు, ఆచార్య భానుమూర్తి, పి ఆర్ ఓ రామశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు అపూర్వస్పందన

విశాలాంధ్ర -విడపనకల్లు : మండలం గడేకల్ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉరవకొండ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సీ కాలనీలో నిర్వహించడం జరిగింది. విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పవతి భీంరెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే 2024 ఎన్నికల్లో కూడామరోసారి జగనన్న ముఖ్యమంత్రి అవుతాడని, ప్రజలలో కొత్త ఒరవడి సృష్టించిందని,ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,అమలు చేసిన ముఖ్యమంత్రి,ప్రజలు మెచ్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. గడేకల్ సర్పంచ్ సుశీల,విడపనకల్ మండల వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి,ఎంపీటీసీ ఓబులేష్,వైకాపా నాయకులు హంపయ్య, ఎర్రన్న, చిన్న తిమ్మన్న, మాధవరెడ్డి,సచివాలయ కన్వీనర్లు ఉమాశంకర్ ,ప్రసాద్,ప్రతాప్, గృహసారథులు లాలెప్ప, మహేష్, మనోహర్, కృష్ణవేణి,నీలావతి,జయమ్మ మారెప్ప,వాలంటీర్లు పాల్గొన్నారు.

17న ముఖ్యమంత్రి పర్యటన

విశాలాంధ్రబ్యూరో- అనంతపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ 17న జిల్లాకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. వసతి దీవెన కార్యక్రమానికి సంబంధించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వెల్లడించారు. ముఖ్య మంత్రి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వారం రోజులు కూడా గడువు లేనందున యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్య మంత్రి పాల్గొననున్న బహిరంగ సభ కోసం నార్పల మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తలశిల రఘురాం, విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబశివా రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి స్థల పరిశీలన చేశారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సభ నిర్వహించుకునేందుకు అనువైన విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారీగా అధికారులకు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డీఆర్వో గాయత్రీ దేవి, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఆర్డీవో మధుసూదన్, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ విశ్వ మోహన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ భాగ్యరాజ్, డీటీసీ శివరామ ప్రసాద్, జేఎన్టీయూ, ఎస్కేయూ వర్సిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర -ఉరవకొండ : ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంలో వేసవికాలంలో తగిలే వడదెబ్బపై రాకెట్ల పిహెచ్సి వైద్యాధికారి పావని,హెల్త్ ఎడ్యుకేటర్ యస్ యమ్ డి షఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు బాగా పెరగడం వలన ఆరుబయట ఆటలు ఆడే సమయంలో ఎండలో పనులకు పోవడం వలన వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండల్లో తిరగకుండా ఉండడం జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని తెలిపారు.ఎండలో బయటకు వెళ్ళవలసి వస్తే కాలికి చెప్పులు ధరించి,తలకు టోపి,రుమాలు ధరించాలని లేదా గొడుగు వేసుకొని వెళ్లాలని సూచించారు.వలుచటి నూలు దుస్తులు ధరించాలని,నల్లటి దుస్తులు ధరించారాదని తెలిపారు.ఎవరైనా ఎక్కువ సమయం నేరుగా ఎండలో పనిచేస్తే వడదెబ్బ సోకే ప్రమాదం ఉందని తలనొప్పి,తలతిరగడం అధిక జ్వరం నీరసం,నాలుక ఎండిపోవడం,మగతగా ఉండడం,స్పృహ కోల్పోవడం లాంటివి వడ దెబ్బ లక్షణాలని తెలిపారు.ఎవరిలోనైనా వడ దెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే అతనికి నీడపాటున చేర్చి దుస్తులు వదులుగా చేసి విసన కర్రతో గాలి విచాలన్నారు.వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఉష్ణోగ్రత తగ్గేవరకు తడిగుడ్డతో వొళ్ళంతా తుడవాలని తెలిపారు.ఓఆర్ యస్ ద్రావణం,కొబ్బరి నీరు,మజ్జిగ నీరు ఎక్కువగా తీసుకోవాలని,కూల్ డ్రింక్స్,మసాలా పదార్థాల జోలికి వెళ్లరాదని కోరారు.అలాగే గర్భిణీ స్త్రీలు రక్తహీనత రాకుండా పోషకాహారం తీసుకోవాలని ఎండకు పోకుండా వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఐరన్ ఫోలిక్ మాత్రలు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. ఎమ్ ఎల్ ఎచ్ పి,సిహెచ్ఓ లు భవాని,భారతీ,సచివాలయ ఎయన్ఎమ్ చాముండేశ్వరీ,హెల్త్ అసిస్టెంట్ ముకుందర్,సీఓ.భగవాన్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాచ్‌మెన్లుకు, స్వీపర్లకు డ్రస్ కోడ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : జవహర్లాల్ నెహ్రూ సాంకేతి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన వాచ్ మెన్లుకు, స్వీపర్లకు డ్రస్ కోడ్ పంపిణి చేశారు. వీసీ మాట్లాడుతూ ప్రతి రోజు ఆఫీసుకు వచ్చేటప్పుడు డ్రస్ తప్పని సరిగా వేసుకొని రావాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి విశ్వవిద్యాల ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో మీ పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, వీఆర్వో డాక్టర్ యం.రామ శేఖర రెడ్డి,యూనివర్సిటీ డిఈ రవికుమార్, యుఈయండి. అస్లాం పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - బుక్కపట్నం : ఈనెల 1వ తేదీన సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని స్థానిక సత్యమ్మ స్వామి దేవాలయం వద్ద జరిగిన ఘర్షణలో తనపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసి కేసు నమోదు చేయాలని కోరినట్లు తెలుగు యువత నియోజ వర్గ ఉపాధ్యక్షుడు సుధీర్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తనపై ఎమ్మెల్యే అనుచరులు తనపై దాడి చేసి గాయ పరిచారని వారిపైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని పక్షంలో దళిత సంఘాలతో ఆందోళన చేస్తామని తెలిపారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం జ్యోతి రావ్ పూలే జయంతిని పురస్కరించుకొని పుట్టపర్తి లో గణేష్ కూడలిలోని సిపిఐ కార్యాలయం లో పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లాకార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహాను బావుడు గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వెనక బాటు తనాన్ని రూపు మాపడనికి విశేష కృషి చేశాడన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బయన్న, ఆంజనేయులు, మహిళా సంగం జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు గౌస్ లాజం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులు స్వాహా...?

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో గతంలో పంచాయతీ అధికారులు సిబ్బంది నిధులు స్వాహా చేసిన కూడా ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. మేజర్ గ్రామపంచాయతీ ఆవరణములో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఇంచార్జ్ కార్యదర్శులు 80 లక్షలకు పైగా దుర్వినియోగానికి పాల్పడ్డారు. మూడు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆ సొమ్ముని రికవరీ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. షాపింగు గదులు వారసంతా దిన సంత ఆటో స్టాండ్ వీటి నుండి సంవత్సరానికి కోటి రూపాయలు పంచాయితీకి ఆదాయం ఉంది. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రజాప్రతినిధులు అధికారులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ప్రజల నుండి వసూలు చేసిన పన్నులను షాపింగ్ గదుల అద్దె డబ్బుని పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా పంచాయతీ సిబ్బంది అధికారులు దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. వీధిని విచారణకు పెనుగొండ డిఎల్పిఓ బాలాజీని నియమించడంతో ఈ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేసి ఆ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు రాజకీయ వత్తిళ్లతో ఉన్నతాధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. పంచాయతీ నిధులు రికవరీ చేసి బాధితులపై చర్యలు తీసుకోవాలని, అలా తీసుకోకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నబీరుసుల్లా తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కాలనీ ఏర్పాటు చేయాలి



విశాలాంధ్ర - తలుపుల : స్థానిక మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీ పూర్తిగా నీలమట్టం అయిపోయిందని, ప్రమాదం సాధు కొన్నాడు. చెరువు తెగితే మొత్తం కొట్టుకొని పోయే ప్రమాదం ఉందని మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎల్వి రమణ తెలియజేశారు. అంతేకాకుండా ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీ సురక్షితమైన ప్రదేశంలో ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, హుస్సేన్ భాష, మహిళా కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కరెంట్ సార్లు మా కష్టాలు చూడండి

విశాలాంధ్ర-కదిరి: కరెంట్ సార్లు మా కష్టాలు కళ్లారా చూడాలంటూ

శ్రీరామ్ నగర్ కాలనికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కదిరి మున్సిపాలిటీ 8వ వార్డు శ్రీరామ్ నగర్ వాసులు, సీపీఐ నియోజక కార్యదర్శి కదిరప్ప, ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్ ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేంద్ర విద్యుత్ కార్యాలయానికి తాళం వేసి సమస్య పరిష్కరించేంత వరకు ఇక్కడ నుండి కదిలే ప్రసక్తే లేదని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇటీవల పెద్ద ఎత్తున గాలి వానలు ఎక్కువై విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా తమ ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు టీవీ ఫ్రిడ్జ్ ఫ్యాను మిక్సీ లాంటి వస్తువులు లో వోల్టేజ్ కారణంగా కాలిపోవడం జరిగిందని కాలనీవాసులు విద్యుత్ అధికారులపై మండి పడ్డారు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తే వారు సమాధానము ఇచ్చేవారే కరువయ్యారని ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఈ చెన్న కృష్ణ త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. పట్టణ కార్యదర్శి లియాకత్, ఉపేంద్ర, జ్యోతి అంజినమ్మ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

తండాలను పరిశీలించండి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణం నందు మంగళవారం అఖిలభారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడు అంజినాయక్ మరియు జిల్లా లీగల్ అడ్వైజర్ పెనుకొండ సబ్ కలెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించి అనంతరం బంజారా తండాల్లో నీటి సమస్య మరియు రోడ్ల సమస్య డ్రైనేజీల తాండలలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సమస్య గురించి వివరించడం జరిగింది.

రథోత్సవానికి భక్తుడు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మే నెలలో జరగబోయే లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవానికి రథసారథి, గుర్రాలను చేయించేందుకుగాను పట్టణంలోని గుడ్డి బావి వీధికి చెందిన ఏటూరి రజినీకాంత్, భార్య సుగుణ కుటుంబ సభ్యులు కలిసి మంగళవారం సాయంత్రం బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం కు ఒక లక్ష 116 రూపాయలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాత మాట్లాడుతూ పట్టణములోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి మహిమగల దేవుడని, తనవంతుగా,ఓ భక్తుడిగా ఈ విరాళాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొనేదాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, బండ్లపల్లి రంగనాథ్ తేరు సేవాకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయండి

విశాలాంధ్ర - అగళి : ఉపాధి హామీ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనులు చేయాలని ఏపిడి జయసింహా ఎంపీడీవో నరేంద్ర కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచులు ఎంపీటీసీలు ఉపాది హామీ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక కామరాజు మాట్లాడుతూ కోడిపల్లి ఇరిగేపల్లి పంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా జరిగిన పనులపై మళ్లీ సామాజిక తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. పాత పనులకే ప్రతి సంవత్సరం కొత్తగా పనులు చేసినట్లు సృష్టించి బిల్లులు కాజేసారని ఆయన మండిపడ్డారు.ఎపిఓ శివన్న, ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంతరాజు, ఈఓఆర్ డి పద్మ, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్ సాబ్, సర్పంచ్ ముద్దరాజు, లక్ష్మమ్మ, హనుమంతరాయప్ప, ఎంపీటిసి లు జయమ్మ, సురేష్, మంజుల, సతీష్, బసవరాజు, టెక్నికల్ అసిస్టెంట్ లు శ్రీధర్, దేవగిరి, దివాకర్, శ్రీనాథ్, రమేష్, వెంకటప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా



మంగళవారం మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో 8 లక్షల సిఎండిఎఫ్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాలు భవనాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తొలుత పూజలు నిర్వహించి, తదుపరి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల కన్నా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశలో తీసుకెళుతుందని, గ్రామీణ ప్రజల సమస్యలను పరిష్కరించుటలో ఇప్పటికే ప్రజల యొక్క మన్ననలను పొందడం జరిగిందన్నారు. ఎంపీడీవో మమతా దేవి, డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ శివారెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాపరెడ్డి, సర్పంచు మాలక్కగుర్రప్పు శ్రీనివాసుల రెడ్డి, కాంట్రాక్టర్ జితేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న పాటూరి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం లోని మల్లాపల్లి పంచాయతీ బుగానిపల్లి గ్రామం లో గత కొద్ది రోజులు గా పేరుకు పోయిన చెత్త చెదారం, మురుగు నీరు, గుంతలు ఉండడం వలన గ్రామస్తులు



ఈ విషయాన్నీ పాటూరి శంకర్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు, అందుకు ఈ విషయాన్ని మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ కి తెలుపగా వారు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు, ఈ విషయాన్ని సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర రెడ్డి వెంటనే స్పందించి వారి సొంత నిధులతో జేసీబీ, ట్రాక్టర్ లను పెట్టి మట్టిని తొలించి పరిసరాలను శుభ్రం చేశారు, ఈ కార్య క్రమంలో సర్పంచ్ శివానంద, మల్లి కార్జున, సిద్ధారెడ్డి, బీకల చంద్ర, బీకల నరసింహ , వార్డుమెంబెర్ విజయకుమార్, నంజుండప్ప,బి. నాగరాజు,డి.శ్రీనివాసులు వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు,దీంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణకి పాటూరి శంకర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నారా లోకేష్‌కు ఎమ్మెల్యే సవాల్

విశాలాంధ్ర - పెనుకొండ : ఎమ్మెల్యే కార్యాలయం నందు మంగళవారం



మహాత్మారావు జ్యోతి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే శంకర్ నారాయణ మరియు వైసీపీ నాయకులు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గానికి మీ పార్టీ తరుపున కమ్మ సవితమ్మకు కాకుండా మా బిసి వర్గాలకు చెందిన నాయకుడికి టికెట్ ఇవ్వాలీ బిసి వర్గానికి టికెట్ ఇచ్చే దమ్ముందా లోకేష్ బిసి వర్గాలకు న్యాయం చేసింది, చేసేది మా వైసిపి పార్టీనే, మీ తాత కు వెన్నుపోటు పొడిచి తేదేపా పార్టీనే కబ్జా చేసిన ఘనత మీ నాన్నది, బిసిలకు టికెట్లు ఇచ్చి న్యాయం చేసి అప్పుడు మాట్లాడు లోకేష్ తేదేపాలో ఉన్న బిసి సొదరులారా మీ సీట్ల కోసం పోరాడండి,బిసి కులాలను అభివృద్ధి చేయడానికి కృషీ చేయండి అంటు పిలుపునిచ్చారు. కావున మీరు అభ్యర్థిని ప్రకటించలేక మీరు సవితమ్మను అభ్యర్థిగా ప్రకటిస్తే బీసీల దూరం అవుతారు అనే ఉద్దేశంతో వాయిదాలు వేస్తూ ఉన్నారు. కావున ఇప్పటికైనా మించింది లేదు మీరు జిల్లా దాటే లోపల పెనుకొండ నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించాలని, ఇక్కడ బీసీలకు ఇస్తారా ఓసీలకు ఇస్తారా అనే సంక్షిప్తంలో ప్రజలు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై ఫైరైన సవితమ్మ

విశాలాంధ్ర - పెనుకొండ : ఎమ్మెల్యే శంకర్నారాయణ వ్యాఖ్యలపై ఫైర్ అయిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సవితమ్మ. చదువు కున్న అజ్ఞాని అని మరో సారి నిరూపించుకున్నావు, నేను పోటీ చేస్తే ఎక్కడ డిపాజిట్స్ కూడా రాకుండా ఎక్కడ ఓడిపోతానో భయం చుటుకుని ఇలా వంకర మాటలు మాట్లాడుతూ కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు



పెడుతు పబ్బం గడుపు తున్నావు, ముందు నీ పార్టీలో నీకు టికెట్ ఉందో లేదో చూసుకో సొంత పార్టీ కార్యకర్తలతో నాయకులతోనూ చెప్పులతో కొట్టించు కున్న నీకు ఇంకా సిగ్గు రాలేదా. మీ పార్టీ పుట్టినప్పటినుండి ఎంతోమందినియోజకవర్గంలో వైసిపి జెండా మోసిన నాయకులు ఉన్నారు. వాళ్లకు టికెట్ రాకుండా మీ పార్టీ కి డబ్బులు ఇచ్చి టికెట్టు కొనుకున్న ఘనత నీది కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కురుబ ఉషశ్రీ చరణ్ కి జగన్మోహన్ రెడ్డి కురుబ ఉషశ్రీ కి నీ మంత్రి పదవి పీకేసి ఆమెకు మంత్రి పదవి ఇచ్చాను అని మీ ముఖ్యమంత్రి అంటున్నారు. మరి రెడ్డి కులస్తుడి ని పెళ్లి చేసుకోలేదా,మరి దీన్ని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నావు. అదేవిధంగా సింగనమల నియోజకవర్గం లో ఆలూరు సాంబ శివారెడ్డి భార్య జొన్నలగడ్డ పద్మావతి ఈమె ఎస్సీ భర్త రెడ్డి కులానికి చెందినవారు మరి దీన్ని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నావు. మీ ముఖ్యమంత్రిని ప్రశ్నించే దమ్ము ధైర్యం లేదా శంకర్ నారాయణ. 2024లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తాం నీ అక్రమాలు,నీ బినామీ ఆస్తులచిట్టి విప్పి ప్రజలు ముందర పెడతాం.అంటూ ఎమ్మెల్యే శంకర్ నారాయణకి ఘాటు వ్యాఖ్యలతో హెచ్చరించారు.

కోఆర్డినేటర్లపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో మాస్ కాఫీ కు పాల్పడుతున్న కోఆర్డినేటర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలోని డిఏఓ ఖతిజున్ కుబ్రాకు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్, పరీక్షలలో మాస్ కాఫీ ని అరికట్టాలని, పరీక్షకు ఎటువంటి ప్రభుత్వ నిబంధన లేకుండా ఇచ్చుకో, చూసుకో, రాసుకో అనే విధంగా విచ్చలవిడిగా మాస్ కాపీ జరిపించి, వేలాది రూపాయలకు అమ్ముడు పోతున్నారు అన్నారు. పరీక్షలు నిర్వహించే చీఫ్ ఆఫీసర్ కోఆర్డినేటర్లతో కుమ్మక్కయి విచ్చలు విడిగా మాస్ కాఫింగు పాల్పడుతుడం

దారుణమన్నారు. కాబట్టి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలనీ, ఎటువంటి ప్రభుత్వం నిబంధనలు పాటించనీ పరీక్షల విభాగం చీఫ్ ఆఫీసర్ కోఆర్డినే టర్ల పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్‌గా డిమాండ్ చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గం ఉపాధ్య క్షులు సూర్యతేజ,నాయకులు ఆకాష్,నవీన్,సురేష్,వినయ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి సమీపంలోని గలిబి పల్లి గ్రామ రోడ్డు

నిర్మాణానికి లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ భూమి పూజ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో మంగళవారం మధ్యాహ్నం సర్పంచ్ తో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం యంత్రాలకు కూడా పూజలు నిర్వహించారు. బోర్లా అంజన్ రెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, మోహన్, శ్యాం ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరిగి భూమి పూజ చేయడం విడ్డూరం

ఎమ్మెల్యే నదమూరి బాలకృష్ణ గలి బి పల్లి గ్రామ రహదారి సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో రాజ్యసభ సభ్యుడు కనకమెడల రవీంద్ర కుమార్ నిధుల నుండి 36 లక్షల రూపాయలు నిధులు తీసుకొచ్చి భూమి పూజ చేస్తే ప్రజా సమస్యలు పట్టని వైసిపి నాయకులు తిరిగి అదే రోడ్డుకే భూమి పూజ చేయడం విడ్డూరంగా ఉందని లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు తామే ప్రత్యేక నిధులు తెచ్చి రోడ్డు వేస్తున్నట్టు ఆ ప్రాంత ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర - చిలమత్తూరు : గడపకు గడపకు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ ఇక్బాల్ఆదేశాలు మేరకు మంగళవారం చిలమత్తూరు మండలంలోని కోడూరు పంచాయతీ కోడూరు గ్రామంలో మండల కన్వీనర్ సానే రంగారెడ్డి, సర్పంచ్ మురళీమోహన్ ఆధ్వర్యంలో గడపకు గడపకు కార్యక్రమం లో భాగంగా ప్రతి గృహానికి తలుపులు తట్టి జగన్ అమలు చేసిన సంక్షేమపథకాలు, వాటిపైన అభిప్రాయాలను తెలుసుకుంటు జగనన్న ప్రభుత్వం మేలు గురించి తెలుపుతూ ముందుకు సాగారు.వైస్ ఎంపీపీ అంజలీదేవి,ఎంపీటీసీ మంజునాథ్ రెడ్డి, ఆదినారాయణ, నాయకులు, కార్యకర్తలు,సచివాయల కన్వీనర్లు, గృహసారథలు, వాలేంటియర్స్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నల్లచెరువు రూరల్ : ఇంటి వద్దకే పాలన అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిదని కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్దా రెడ్డి అన్నారు. మండలపరిధిలోని ఓరువాయి సచివాలయం, మద్దేపల్లి నందు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణా రెడ్డి, వైస్ ఎంపీపీ లు నారాయణ స్వామి, రామ లక్ష్మమ్మ, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, జె సి ఎస్ ఇన్చార్జులు, సర్పంచులు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బుక్కపట్నం: పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అగ్రహారం, రాసింపల్లి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు , ఎంపీటీసీ అర్జ నాయకులు హనుమంత రెడ్డి, కేశప్ప, రమణారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అగళి : జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు కోరారు. జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా అగళి, ఎచ్ డి హళ్లి పంచాయతీలోని గ్రామాల్లో మంగళవారం ప్రతి ఇంటింటికి వైకాపా నాయకులు వెళ్లి జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటి తలుపులకు అంటించారు. ఎచ్ డి హళ్లి పంచాయతీ సర్పంచ్ రామకృష్ణప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శమైనవి

విశాలాంధ్ర - రొద్దం : సత్యసాయి జిల్లా స్థానిక మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు తొగట రవిశంకర్, ఈ పవన్, నాయకులు తిప్పేస్వామి, మనోహర్, బి గోపాల్, వేణుగోపాల్ తదితరులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఆదర్శమైన వని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద గల జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు పని కుమార్, పురుషోత్తం గౌడ్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంబటి సనత్, ఎస్. శ్రీన, పాల్గొన్నారు. తదుపరి బిజెపి పట్టణ రూరల్ అధ్యక్షులు రాజు చికిచెర్ల అరవింద్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుంపర్తి పరమేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోట్లూరు చంద్ర ,బిజెపి ప్రధాన కార్యదర్శి రాప్తాటి రాము, విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జై చంద్రారెడ్డి, నాయకులు రామకృష్ణ నాయక్, రాంప్రసాద్ ,ఆంజనేయులు, లక్ష్మయ్య లు కూడా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తదుపరి బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఈశ్వరయ్య, బలరాముడు, ముత్యాలప్ప, ఉరుకుందప్ప ,యజ్ఞన్న, నాగభూషణం, వాసు కుమార్, నాగరాజు, పులే విగ్రహానికి పూలమాలలు వేసి ని

విశాలాంధ్ర-బుక్కపట్నం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య తెలిపారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపకులు ఆదినారాయణ, వెంకటేశ్వర ప్రసాద్, దస్తగిరి చంద్రమోహన్ , నాగేంద్ర, ఓబయ్య,వెంకటకృష్ణయ్య, పాల్గొన్నారు.

ఉచిత శిబిరమును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని సాయి నగర్లో గల స్పందన ఆసుపత్రిలో ఈ నెల 12వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంట వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. ప్రత్యేక సంతాన వైద్య నిపుణురాలు డాక్టర్. ప్రియాంక రెడ్డి వైద్య చికిత్సలను అందించబడుతూ, సంతాన సాఫల్యం కొరకు తగిన సలహా, సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా ఐవిఎఫ్ ప్యాకేజీలపై రూ.25,000 లు తగ్గింపు కూడా విధిగా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సంతానం లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కి తెలుగు మహిళా నాయకురాలు మంగళవారం సబ్ కలెక్టర్ కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు. మన రాష్ట్రంలో మద్యం సేవించడం మరియు దుర్వినియోగ వలన పరిణామాలు కల్తీ మద్యం కారణంగా పశ్చిమగోదావరి జిల్లాలో గత ఏడాది వారం రోజుల వ్యవధిలో కల్తీ మద్యం సేవించి 18 మంది ప్రాణాలు కోల్పోయారు. మద్యం మత్తులో, మా కుటుంబాలు , ఆర్థిక పరిస్థితులు అన్నీ నాశనమవుతున్నాయన్నారు.తెలుగు మహిళ కళ్యాణి అరెస్టును ఖండిస్తున్నామని వారు తెలిపారు.

పాదయాత్ర జయప్రదం

విశాలాంధ్ర-పుట్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా

లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర గడచిన నాలుగు రోజులుగా శింగనమల నియోజకవర్గంలో కొనసాగింది. ఈ నాలుగు రోజులుగా పాదయాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసినందుకు శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

మెకానిక్ షాపు దగ్ధం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని మార్కెట్ రోడ్డులో మెకానిక్ షాప్ నిర్వహిస్తున్న రఫీకు చెందిన దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ద్విచక్ర వాహనాలతో పాటు గాలి మిషన్, ఇతర సామాగ్రి కాలి బూడిదైంది. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప అక్కడ చేరుకొని బాధితుడు రఫీని పరామర్శించి పదివేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, ఎల్ఎన్ నారాయణస్వామి,శ్రీనివాసులు,నాయకులు అమానుల్లా పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని కృప డిగ్రీ కళాశాలలో మంగళవారం డాక్టర్ భాస్కర్ నాయుడు పర్యావరణవేత్త ఐహెచ్ఆర్‌సి సభ్యులచే ఎన్ఎస్ఎస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్ఎస్ఎస్ పై పలు విషయాలను తెలియజేస్తూ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు విద్యార్థులకు



ప్రకృతి పరిరక్షణ వారి బాధ్యతలు గుర్తు చేయడం జరిగిందని, ప్రకృతి వల్ల కలిగే లాభనష్టాల గురించి తెలియజేయడం, ప్రకృతి పరిరక్షణలో మీ వంతు బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి పరిరక్షణ కోసం ఎన్ని వేల కోట్లు వెచ్చిస్తున్నారు అని తెలిపారు. రాజస్థాన్లోని కార్ ఎడారి చిరపుంజి వీటి మధ్య తేడా జీవన విధానంలో తేడా అదేవిధంగా ఫారెస్ట్ అన్న ఆరు అక్షరాల గురించి. ఫుడ్ ఆక్సిజన్ రైన్స్,ఎకో బ్యాలెన్స్, సాయిల్ కన్జర్వేషన్, టెంపరేచర్ బ్యాలెన్స్ ,అండ్ టింబర్ గురించి పూర్తిగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలియజేయడం జరిగిందన్నారు.కళాశాల కరస్పాండెంట్ పెద్ది రెడ్డి,జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ధర్మవరం జనరల్ సెక్రెటరీ మాస్టర్ హరికృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ కరస్పాండెంట్ సిబ్బంది, పాల్గొన్నారు.

రైల్వే పనులపై పరిశీలన

విశాలాంధ్ర-చెన్నే కొత్తపల్లి: మండల పరిధిలోని కోన సమీపంలో గల మూడు అండర్ బ్రిడ్జ్ పనుల వద్ద ఐఓబి రైల్వే పనులపై మంగళవారం రైల్వే పెనుకొండ ఇన్చార్జ్ కుమార్ అజిత్ రాగ్, ఆర్డీవో తిప్పే నాయక్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ద్వారా రైల్వే డబ్లింగ్ పనులు అత్యవసరంగా చేయాల్సి ఉన్నందున కోన నుండి వివిధ గ్రామాలకు వెళ్లే మూడు అండర్ బ్రిడ్జిలను పరిశీలించడం జరిగిందని, ఈ మూడు బ్రిడ్జిలలో ఏదే ఒక బ్రిడ్జి ను నిర్ణయం చేసి 90 రోజుల్లో రైల్వే డబ్లింగ్ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చెన్నై కొత్తపల్లి ఎమ్మార్వో సుబ్బలక్ష్మి, సి ఎస్ జి టి అనురాధ, సర్వేయర్ అంజన్నప్ప, మండల సర్వేయర్ సంతోషిమాత, వీఆర్వో తులసి, సచివాలయ సర్వేయర్ల పాల్గొన్నారు.

రవాణా చార్జీలు వసూలు చేయడం లేదు

విశాలాంధ్ర-తనకల్లు: ఐదు కిలోమీటర్ల లోపు ఎటువంటి రవాణా చార్జీలు వసూలు చేయడం లేదని భారత్ గ్యాస్ ఏజెన్సీ విచారణ అధికారులకు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ వినాయక భారత్ గ్యాస్ ఏజెన్సీ వారి అధిక ధరలు సరైన మెకానిక్ సదుపాయం లేదని, అలాగే మానిటరీ ఇన్సూరెన్స్ చార్జీలు చెల్లిస్తేనే గ్యాస్ ఇస్తాము అనే నిబంధనలు ఉన్నాయని, అభియోగాలపైన గత సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు మేరకు మంగళవారం తహసిల్దార్ కార్యాలయము నుండి ఆర్ ఐ ఇద్దరు విఆర్వోలు భారత్ గ్యాస్ ఏజెన్సీ లో విచారణ చేపట్టారు. ఏజెన్సీ నిర్వాహకుడు లేకపోవడంతో అక్కడ మేనేజర్ యుగంధర్ ను అడగగా మా ఏజెన్సీలో ఐదు కిలోమీటర్ల వరకు రవాణా సౌకర్యం ఉచితంగా అందిస్తున్నామని, అలాగే ఐదు నుండి పది కిలోమీటర్ల వరకు 20 రూపాయలు వసూలు చేస్తున్నామని, పది కిలోమీటర్ల పైబడిన రవాణా ఖర్చు 30 రూపాయలు వసూలు చేస్తున్నామని తెలిపారు.ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇన్సూరెన్స్ క్లైమ్ అవడం కోసం మానిటరీ ఇన్సూరెన్స్ చార్జెస్ ప్రకారం 236 రూపాయలు వసూలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మా భారత్ గ్యాస్ ఏజెన్సీలో ట్రైనింగ్ పొందిన మెకానిక్ ఉన్నాడని మా మెకానిక్ ఎవరైనా కాల్ చేస్తే వెంటనే స్పందించి రిపేరు చేస్తాడని తెలిపారు. ఈ విషయాలను రాతపూర్వకంగా ఆర్ ఐ నాగేశ్వరరావుకు అందించారు. ఈ విషయాలపై ప్రజా అభిప్రాయంలో తప్పిదములు ఉంటే స్థానిక ఏజెన్సీ పైన చర్యలు తీసుకుంటామన్నారు. వీఆర్వోలు విజయ్ కుమార్ మనోహర్ పాల్గొన్నారు.